కామెడీ కథ

# నారీ నారీ నడుమ మురారి!

**... ఆఫీసు ప్రాంగణమంతా హడావు...గా ఉంది. సిబ్బంది మాత్రం పని ప్రక్కనపెట్టి ఎదురుగా దీనంగా చూస్తున్న ఒ...ాన్ని సైతం పట్టించుకోకుండా సొళ్ళు కబుర్లు చెప్పుకుంటూ, కుళ్ళు జోకులు వేసుకుంటూ ...వ్వుకుంటున్నారు.**

అలాంటి సమయంలో ''సార్ మీ... ఫోన్!'' అంటూ ప్యూను వచ్చి చెప్పటంతో టైపిస్టు సుబ్బారావుతో మా...షుతున్న వాడల్లా హడావుడిగా ఫోను వైపు పరుగెత్తాడు మురారి.

ప్యూను వెటకారపు నవ్వును బ...్ తన భార్యే ఫోన్ చేసిందని గ్రహిస్తూ రిసీవర్ అందుకుని హలో అన్నాడు.

''ఏంటి ఇంత ఆలస్యం, టైపిస్టు... మాట్లాడుతున్నారా?'' అటువైపు నుండి కోపంగా భార్య గొంతు విన్పి...ింది.

''అవును లక్ష్మీ, ఏంటి విషయం?'' అన్నాడు ఆ విషయం ఆమెకెలా తెలి...దని ఆశ్చర్యపోతూ.

''హమ్మో! హమ్మో! నేనప్పుడే అ...కున్నా ఆ టైపిస్ట్ టక్కులాడితో తైత...లాడుతూ ఉంటారని.''

పక్కలో బాంబు పేలినట్లు అదిరి...డ్డాడు మురారి. ''అదికాదే నువ్వు విషయం తెలియకుండా ఏదేదో ఊహి...చుకుంటున్నావ్. మా టైపిస్ట్ ఆడది ...ు. మగాడు. వాడి పేరు సుబ్బారావు'' అన్నాడు ఆందోళనగా.

''కథలు చెప్పకండి. సాయంత్రం ...ంటికి రండి మీ పని చెప్తాను.'' అంటూ పెద్ద శబ్దంతో ఫోన్ పెట్టేసింది.

ఈరోజు ప్రొద్దుటే ఎవరి ముఖం ...ూశానురా భగవంతుడా! అనుకుంటూ ఉసూరుమంటూ వచ్చి సీట్లో ...ాలబడ్డాడు మురారి.

మురారి కర్రలా బిగుసుకుపోయి ...గా ఫోనులో మాట్లాడటం చూసి అతడి పరిస్థితిని ఊహించుకొని ము...ుసిగా నవ్వుకోసాగారు మిగతా స్టాఫ్.

ఈ అనుమానపు జబ్బు లేకపోతే ...ర్యేషు దాసీ, కరణేషు మంత్రి, భోజ్యేషు మాతా అనే మాటలకు అర్థం ...ురారి భార్యే అని చెప్పుకోవాలి. అసలు మురారికి లక్ష్మితో ముడి చాలా ...తంగా పడింది.

★★★

తండ్రి పోరు పడలేక తప్పనిసరి పరి...తులలో తండ్రి చిన్ననాటి స్నేహితుడి కూతుర్ని చూసేందుకు మధ్యాహ్నా... బయలుదేరాడు మురారి. అభివృద్ధి అనేది భూతద్దం పెట్టి చూసినా క...ంచని మారుమూల పల్లెటూరు అది. ఆ ఊరికి ఒకే ఒక్క బస్సు తిరుగు... ఉంటుంది.

మురారి దురదృష్టంకొద్దీ బస్సు సరి... అడవి మధ్యలో ఆగిపోయింది. డ్రైవరు అటుగా వస్తున్న ట్రాక్టరును పట్టు...ని తిరిగి టౌనుకు వెళ్ళి మెకానిక్‌ను తీసుకొచ్చి రిపేరు చేయించేసరికి ...ాత్రి ఏడు గంటలయింది. ఆ గాఢాంధకార గతుకుల రోడ్డులో మొరా...స్తూ ప్రయాణించి తను దిగవలసిన చోటుకు చేరేసరికి రాత్రి పదకొండు ...ంటలైంది. అక్కడి నుండి రెండు కిలోమీటర్లు నడిస్తే ఆ ఊరు వస్తుంది.

ఆ నిశిరాత్రి కీచురాళ్ళ చప్పుడుకు, ...డ్లగూబల అరుపులకు దూరం నుంచి విన్పిస్తున్న నక్కల ఊళలకు భయపడుతూ దేవుడిపై భారం వేసి ...వసాగాడు.

ఊరు సమీపించేసరికి ఆ ముందు రోజు కురిసిన వర్షం వలన నేల బురదగా ఉండటంతో జారి ప్రక్కనే ఉన్న బూడిదకుప్పపై పడిపోయాడు. దెబ్బలైతే తగలలేదుకాని షేపులు మాత్రం పూర్తిగా మారిపోయాయి.

తండ్రి చెప్పిన గుర్తులను మననం చేసుకుంటూ ఆ రాత్రి ఓ ఇంటి ముందు ఆగాడు. సరిగ్గా అదే సమయంలో దాహంతో నిద్రలేచిన ఆ ఇంట్లోని ఓ అమ్మాయి నిద్రకళ్ళతో కిటికీలో నుంచి బురదబట్టలతో బూడిద ముఖంలో ఉన్న మురారిని చూడటం కెవ్వున అరవటం ఒకేసారి జరిగింది.

ఆ అరుపులకు ఇంట్లోని వారందరూ మేల్కొన్నారు. ఆమె చూపించిన వైపుచూస్తూనే దొంగ దొంగ అంటూ కేకలు వేయడంతో చుట్టు ప్రక్కల వారందరూ మేల్కొని మురారి తేరుకొనేలోగా అందరూ కలిసి చితక బాదేశారు.

''నేను దొంగను కాదు, రామనాథంగారింటికి పెళ్ళి చూపులకు వచ్చిన పెళ్ళికొడుకును బాబోయ్'' అంటూ మురారి గొంతుచించుకొని ప్రాణభయంతో అరవడంతో ఒక్కసారిగా ఆగిపోయారు.

''పెళ్ళి చూపులకు వచ్చావా? మీ నాన్న పేరేంటి?'' ఓ బుర్రమీసాలాయన అనుమానంగా, ఆశ్చర్యంగా అడిగాడు.

''పద్మనాభరావు'' ఏడుపుముఖంతో అన్నాడు.

''ఓర్ని నువ్వు పద్మనాభుని కొడుకువట్రా! నిక్కర్లేకుండా తిరిగే రోజుల్లో నిన్ను చూశాను. ఈ అవతారం ఏంటి? పాపం బిడ్డను గొడ్డును బాదేసినట్టు బాదేసినారు గదరా!'' అని నొచ్చుకుంటూ ప్రేమగా లోపలికి తీసుకెళ్ళి వేడినీటిలో స్నానం చేయించేసరికి పోయిన ప్రాణం వచ్చినట్లైంది.

తనను చూసి అరిచిన అమ్మాయే సదరు పెళ్ళికూతురని ఆ తర్వాత తెలిసింది. తనను చూసేందుకు అంతదూరం నుండి అష్టకష్టాలు పడి వచ్చి అలా దెబ్బలు తిన్నందుకు మంగలక్ష్మి కళ్ళనుండి నీళ్ళు ధారలై ప్రవహించసాగాయి.

ఆల్చిప్పల్లాంటి ఆమె కళ్ళు చూస్తూనే దెబ్బలను క్షణంలో మరచిపోయి అమాంతం మనసు పారేసుకున్నాడు మురారి.

చూస్తుండగానే ఇద్దరికీ పెళ్ళైపోయింది. అలాగే ప్రమోషన్ మీద మురారికి ట్రాన్స్‌ఫర్ అయింది.

మంగలక్ష్మికి మురారి అంటే వల్లమాలిన ప్రేమ. కాని పొరపాటున పరాయి స్త్రీ వైపు చూశాడా అనుమానంతో అపరకాళి అవుతుంది.

★★★

''మురారీ టైమ్ అయింది వెళ్దామా!'' తన కొలీగ్ పలకరించేసరికి ఫ్లాష్ బ్యాక్ నుండి బయటకువచ్చి ఇంటి దగ్గర ఎలాంటి సీన్‌ని ఎదుర్కోవాలో అనుకుంటూ భారంగా బయలుదేరాడు.

మెల్లగా లోపలకు అడుగుపెట్టాడు మురారి. తుపాను ముందు ప్రశాంతతలా వుంది వాతావరణం.

మురారివైపు ఓసారి కోపంగా చూసి లోపలికి వెళ్ళి కాఫీ తీసుకొచ్చి టీపాయ్ పై పెట్టింది మంగలక్ష్మి.

ఇంకా దండయాత్ర మొదలుకాలేదేంటబ్బా! అనుకుంటూ కాఫీ సిప్ చేస్తూనే ఒక్కసారిగా ''ఊ... మంటా మంటా'' అని అరుస్తూ అనుమానంగా భార్యవైపు చూశాడు.

''ఏం మంటగా ఉందా? వెరైటీగా ...ంటుందని పంచదార బదులు కాఫీలో కారం పొడి కలిపాను. రుచిగా ఉ...నా?'' వ్యంగ్యంగా అంది.

''అబ్బా నోరు మండిపోతోందే'' బా... చిందులేయసాగాడు.

''ఇక్కడ నా గుండె మండిపోతోంది, ...రి నేనేం చేయను'' కోపంగా అంది.

''అది కాదే నువ్వు నన్ను అపార్థం చేస...ంటున్నావ్''

''కాదు మీ మగబుద్ధిని బాగా అర్థం ...ుకున్నాను. టైపిస్టుతో మాట్లాడుతున్నానని చెప్పేందుకు ఎంత ధైర్యం! ...గా టైపిస్టు మగాడు అంటూ కప్పిపుచ్చుకునేందుకు మరో అబద్ధమా? ... వగలాడి టైపిస్టు సుందరిని నేను చూడలేదా?'' అంటూ చేతికందిని ...స్తువులను మురారిపై విసరసాగింది.


''టైపిస్టు సుందరికి ఎప్పుడో ట్రాన్స్‌ఫర్ ...యిందే ఆమె ప్లేసులో సుబ్బారావు వచ్చాడు'' అంటూ నెత్తీనోరు బాదుక...ాగాడు మురారి.

చివరికి ఏం చేయాలో పాలుపోక సుబ్బా...రావుకు ఫోన్ చేసి మంగలక్ష్మి చేత మాట్లాడించి టైపిస్ట్ సుందరి స్థానంలో ...సుబ్బారావు ట్రాన్స్‌ఫర్ మీద వచ్చినట్లు అతికష్టం మీద నమ్మించాడు ము...ి.

భర్తను అనవసరంగా అనుమానించినట్ల...రుజువౌతూనే అగ్నిగుండాల్లాంటి ఆమె కళ్ళు కన్నీటి కుండలయ్యాయ... భర్తను వాటేసుకొని భోరుమంది.

నీకు కోపం వచ్చినా, సంతోషం వేసినా ...టం కష్టమే అంటూ అనునయించసాగాడు. ఆ రాత్రి ఆ ప్రణయక...ం తరువాత జరిగిన సంగమం మాత్రం జీవితంలో మరచిపోలేనిదై...ది. అందుకే మురారి భార్య గయ్యాళితనాన్ని భరిస్తూ ప్రేమిస్తున్నాడు.

★★★



ఆ రోజు భార్యతో సినిమా ప్రోగ్రాం ఉండటంతో ఆఫీస్ క్లోజింగ్ టైమ్ అవుతూనే హడావుడిగా బయటకు రాగాసాడు మురారి. అదే సమయంలో ఆటోవాలాను కేక వేస్తూ ఎదురుగా వస్తున్న మురారిని చూసుకోకుండా డ్యాష్ ఇచ్చింది ఓ నీలికళ్ళ సుందరి.

ఆ చిన్న యాక్సిడెంట్‌లో మురారి చేతిలోని ఫైలు ఆమె చేతిలోని హ్యాండ్ బ్యాగ్ క్రిందపడటం, ఫైలులోని కాగితాలు, బ్యాగులోని వస్తువులు చెల్లాచెదురవటం అనుకోకుండా జరిగిపోయింది.

ఒకరికొకరు సారీ చెప్పుకుంటూ ఆమె బ్యాగును సరిచేసుకుని వెళ్తుంటే మురారి చిందర వందరగా పడిన కాగితాలను తీసి ఫైలులో పెట్టుకున్నాడు. ఆ సంఘటనలో ఆమె బ్యాగులో నుంచి క్రిందపడిన ఓ విజిటింగ్ కార్డ్ కాగితాలతో కలిసి మురారి ఫైలులోకి వెళ్ళడం యాధృచ్ఛికంగా జరిగింది.

ఇంటికి వెళ్ళేసరికి మంగలక్ష్మి తయారై ఉంది. మురారి హడావుడిగా ఫైలును టేబుల్‌పై విసిరి బాత్‌రూమ్‌లోకి దూరాడు. ఫైలును టేబుల్ పైకి విసిరినపుడు అందులో నుండి నీలిరంగు కళ్ళసుందరి విజిటింగ్ కార్డ్ జారి మంగలక్ష్మి పాదాల చెంత పడటం అతడు గమనించలేదు.

ఫ్రెష్ అయి బాత్‌రూమ్‌లో నుండి బయటకు వస్తూనే మంగలక్ష్మి కోపావతారాన్ని చూసి బిగుసుకుపోయాడు మురారి.

''ఎవరీ కావేరి? ఈ గ్రంథం ఎప్పటినుండి నడుస్తోంది?'' అంటూ విజిటింగ్ కార్డ్ ముఖంపై విసిరికొట్టింది.

''నా మెడకు ఉరిలా ఈ కావేరి ఎవరే? ఈ విజిటింగ్ కార్డ్ ఎక్కడిది?'' అంటూ ఎదురు ప్రశ్న వేశాడు.

''జేబులో పెట్టుకుంటే నేనెక్కడ చూస్తానోనని ఫైలులో పెట్టుకుంటే అది జారి మీ గుట్టురట్టు చేసింది.''

''నిజంగా ఈ కావేరి ఎవరో నాకు తెలీదే నీ మీదొట్టు.''

''అమ్మో! అమ్మో! నామీద ఒట్టేసి నేను చస్తే దాన్ని కట్టుకుందామనుకుంటున్నారా?'' అంటూ దిండును ముఖంపైకి విసిరింది.

ఆ దెబ్బకు కళ్ళు బైర్లు కమ్మాయి. అప్పుడు కన్పించింది నీలికళ్ళ సుందరిని డ్యాష్ కొట్టిన సీను. బహుశా ఆమె హ్యాండ్ బ్యాగులో నుండి ఈ కార్డు తన ఫైలులోకి వచ్చిందేమో అనుకుంటూ ఆ మాటే భయపడుతూ చెప్పాడు.

బొంకటానికి ప్రయత్నించకండి అంటూ కాళికావతారం ఎత్తింది. సినిమా ప్రోగ్రాం

షేక్ ఫక్రుద్దీన్

క్యాన్సిల్ అయింది. మురారికి ఆ రా(

★

మరునాటి ఉదయానికి కూడా
చించి ఆలోచించి కార్డ్‌లోని ఆఫీసు
గురించి వాకబు చేసాడు. కావేరి ఆ ఆ
ట్రైనింగ్ కోసం హైదరాబాద్ వెళ్ళిం
అడ్రస్ మరియు కంపెనీ పర్మినెంట్ ర

ఇప్పుడు కావేరికి తనకు ఎలాంటి
కోవాలి అనుకుంటుండగా ప్యూను
ఆగింది.

''సార్! ఆఫీస్ పనిమీద మీరు అర్జె
తొందరగా రమ్మంటున్నారు'' ఒగరు

వెంటనే ఐడియా వచ్చింది. హైద
సాల్వ్ చేసుకోవచ్చనుకున్నాడు. కాని
న్నాడని మురారికి తెలియదు.

★

ఎంత తొందర చేసినా హైదరాబాద
మిది గంటలయింది. కావేరి ఉండే హో
డాలో రిహార్సల్స్ వేసుకుంటూ కాలిం

తలుపు తీస్తూనే మురారిని చూసి
మీకే గదూ నేను డ్యాష్ ఇచ్చింది'' అం

''మీరు డ్యాష్ ఇచ్చింది నాకు కాద
కథంతా చెప్పుకొచ్చాడు మురారి.

''అంత అమాయకురాలైన గయ్యా
రండీ బాబూ!'' అంటూ పడీ పడీ నవ్వ
రికి సారీ అంది నవ్వాపుకుంటూ.

ఇంతలో కాలింగ్‌బెల్ మ్రోగటంతో
తన రూమ్ మేట్ వచ్చిందేమో అనుకు
చూసింది. అక్కడ పోలీసులు నిలబడి
బుల్ మురారి వైపు ఆశ్చర్యంగా, అన
ఎక్కడో చూసినట్లు మురారికి అన్పించ

''సారీ ఫర్‌ది డిస్టర్బెన్స్ మేడం. ఈ
భార్యాభర్తల్లా చెలామణీ అవుతూ నేర
హోటల్‌లో ఉన్నారని ఇన్‌ఫర్మేషన్ వ
బోతూ ''ఈయన మీవారా?'' అంటూ

అప్రయత్నంగా అవును అనేసింది కా

''అలా ఎందుకన్నారు? ఈ విషయ
చంపేస్తుంది'' పోలీసులటు వెళ్తూనే కం

కాళరాత్రి అయ్యింది.

★

గలక్ష్మి కోపం చల్లారలేదు. ఆలో
న్ నంబరుకు డయల్ చేసి ఆమె
లో క్రొత్తగా జాయిన్ అయిందని,
అక్కడ ఆమె బసచేసిన హోటల్
మ్ నంబరు చెప్పారు.

ంబంధం లేదని ఎలా రుజువు చేసు
ల్లారావు సైకిలు ఇంటి ముందు

గా హైదరాబాద్ వెళ్ళాలట. బాస్
చెప్పాడు పుల్లారావు.

బాద్ వెళ్ళి కావేరిని కలిసి ప్రాబ్లం
సుడిగుండంలో చిక్కుకుపోతు

★

పని అయిపోయేసరికి రాత్రి ఎని
ల్‌కు వెళ్ళి ఆమెతో ఎలా మాట్లా
బెల్ నొక్కాడు.

శ్చర్యపోయింది. ''నిన్న ఉదయం
లోపలకు ఆహ్వానించింది.

నా జీవితానికి'' అంటూ జరిగిన

భార్యతో కాపురం ఎలా చేస్తున్నా
టూ మురారి సీరియస్‌గా చూసేస

న్ చేసేందుకు బయటకు వెళ్ళిన
ూ తలుపు తెరచి ప్రశ్నార్థకంగా
న్నారు. అందులోని లేడీ కానిస్టే
ానంగా చూడసాగింది. ఆమెను
గింది.


ఫొటోలో ఉన్న ఇద్దరు నేరస్తులు
కు పాల్పడుతున్నారు. వారు ఈ
సరికి చెక్ చేస్తున్నాం'' అని వెళ్ళ
డిగాడు.

రి.

తెలిస్తే మా ఆవిడ మనిద్దర్నీ కలిపి
రుగా అన్నాడు మురారి.

''అలా అనకపోతే మనిద్దరి మధ్య నీచమైన సంబంధం ఉందనుకుంటారు. అయినా ఈ విషయం మీ ఆవిడకు ఎలా తెలుస్తుంది మీ పిచ్చికాకపోతే! రేపు నేను మా బాబాయిగారి ఊరికి వెళ్తున్నాను. ఎల్లుండి నేనే స్వయంగా మీ ఇంటికి వచ్చి మీకు నాకు ఎలాంటి సంబంధం లేదని కన్విన్స్ చేస్తాను లెండి'' అంది కావేరి.

కృతజ్ఞతగా ఆమెకు నమస్కారం చేసి బయలుదేరాడు మురారి. కాని




పాపం ఆ లేడీ కానిస్టేబుల్‌ది తన భార్య ఊరేనని, పైగా ఆమె మంగలక్ష్మి స్నేహితురాలని, ప్రస్తుతం తను చూసిన సన్నివేశాన్ని ఫోనులో తన భార్యకు వివరిస్తుందని తెలియని మురారి మనసులో నుంచి భారం దిగిపోయినట్లుగా నడవసాగాడు.

★★★

ఉదయాన్నే ఫస్ట్ బస్సు దిగి ఉత్సాహంగా ఇంటికి వెళ్ళేసరికి తలుపుకి తాళం కప్ప వెక్కిరిస్తూ కన్పించింది.

''అరె! మురారీ వచ్చావా? ఓ అరగంట ముందే మీ ఆవిడ ఊరెళ్ళిందే! ఇదిగో నీకిమ్మంది'' అంటూ తాళం చెవి ఓ ఉత్తరం మురారి చేతిలో పెట్టింది పక్కింటి బామ్మ.

ఆదుర్దాగా ఉత్తరం తెరిచాడు. ''హైదరాబాదు లాడ్జీలో మీ చిన్నిల్లు బాగోతం నాకు తెలిసిపోయింది. నా స్నేహితురాలు లేడీ కానిస్టేబుల్ అంతా చెప్పింది. ఇక మీ ముఖం నాకు చూపించకండి'' అని ఉందా ఉత్తరంలో.

మురారికి కాళ్ళ క్రింద భూమి కదులుతున్నట్లు అన్పించసాగింది. ఉత్తరం చదివి తాళం తీయకుండానే వెళ్ళిపోతున్న మురారిని అయోమయంగా చూడసాగింది పక్కింటి బామ్మ.

★★★

మురారిని చూస్తూనే కోపంగా ముఖం తిప్పేసుకుంది మంగలక్ష్మి.

ఎన్నో రకాలుగా బ్రతిమాలుతూనే ఉన్నాడు మురారి. వారిద్దరి ప్రణయ కలహం తెలియని అత్తమామలు గదిలో కూతురు అల్లుడు ప్రణయకలాపాలు సాగిస్తున్నారని మురిసిపోసాగారు. మంగలక్ష్మి మురారిని విదిలించి కొట్టి కోపంగా బయటకు వెళ్ళింది. వంటరిగా మిగిలిపోయాడు.

ఒక్కసారిగా ముందు గదిలో కలకలం మొదలైంది.

''ఏమే కావుడూ! ఇప్పుడేనా రావటం? ఇన్నాళ్ళకు గుర్తొచ్చామా మేము'' మంగలక్ష్మి తల్లి ప్రేమగా ఎవరినో పలకరిస్తోంది.

''లేదు పిన్నీ చదువు ఉద్యోగం గొడవల్లో పడి రాలేకపోయాను. అక్క పెళ్ళికి కూడా వచ్చేందుకు వీలు కాలేదు. అరే అక్క కూడా ఇక్కడే ఉందే! అక్కా! బావ కూడా వచ్చాడా? ఎక్కడున్నాడు?'' అంటూ మంగలక్ష్మి చేయి పట్టుకొని గదిలోకి దూసుకొచ్చింది ఓ అమ్మాయి.

ఇద్దరూ ఒకరినొకరు ఆశ్చర్యంగా చూసుకున్నారు.

''కావేరిగారూ! మీరా?'' ఉత్కంఠతో అన్నాడు మురారి.

''అక్కా! బావగారు వీరేనా?'' నమ్మలేనట్లు అంది.

''అవును తల్లీ రాత్రి హోటల్‌లో మనిద్దర్ని చూసి అపార్థం చేసుకున్న ఈవిడగారి కానిస్టేబుల్ ఫ్రెండు ఉన్నవీ లేనివీ కల్పించి మరీ ఫోను చేసి చెప్పింది. అప్పటి నుండి ఈవిడగారు నిప్పులు చెరుగుతూ మౌనవ్రతం పట్టారు'' అక్కసునంతా వెళ్ళగ్రక్కసాగాడు మురారి.

''అక్కా! ఏంటే మరీ నువ్వింత అనుమానం రాక్షసివైపోయావ్. చూడూ ఇంకోసారి ఈవిధంగా ప్రయత్నించావంటే ఏ మొగుడూ దొరక్కపోతే అక్క మొగుడే దిక్కంటూ బావతో సెటిలైపోతాను. ప్రణయకలహం తీరిందిగా పానకంలో పుడకలా మధ్యలో నేనెందుకూ! బాబాయ్‌ని పలుకరించి వస్తాను.'' అంటూ బయటకు నడిచింది కావేరి.

తరువాత మంగలక్ష్మి మురారి గుండెలపై ఒదిగి భోరున ఏడ్వడం, అతడు బుజ్జగించడం, ప్రణయకలహం తరువాత మరిచిపోలేని మధుర సంగమం షరా మామూలే కదా!

★